

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 25 ఆగస్టు 2025





సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

18 వసంతాలు పూర్తి 19వ వసంతంలోకి అడుగుపెట్టి వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు, మరియు సిబ్బందికి ఇవే మా హార్థిక శుభాకాంక్షలు...

మీ..

తహసిల్దార్,మండల వీఆర్వోలు, మరియు కార్యాలయ సిబ్బంది, చంద్రగిరి,తిరుపతి జిల్లా



సూర్య 19 YEARS ANNIVERSARY

వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజాలను నిర్భయముగా రాస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. అలుపెరుగని పోరాటం సాగిస్తూ.. 19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

మీ..

మండల ప్రజా పరిషత్ అధికారి మరియు మండల సచివాలయ సిబ్బంది, చంద్రగిరి, తిరుపతి జిల్లా


- గుడిపాల పసుమందలో అనధికార క్వారీ తవ్వకాలు..
- ఓ వైకాపా నాయకుడి తీరే అంత..

అధికారులు తీసుకుంటున్న ఆమ్యామ్యాలు ఎంత...

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



## అనుమతి గోరంత..
# తవ్వుకున్నది కొండంత..!

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొట్టే వారి అరాచకాలు ఎప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో క్వారీగా నిర్వహణలో ఏ మాత్రం తగ్గకుండా విచ్చలవిడిగా వేలకోట్ల రూపాయలను కొల్లగొట్టి ప్రభుత్వా ఖజానాకు తూట్లు పొడిచిన వారే నేటికీ తమ ఆదాయాన్ని అక్రమంగా ఆర్జిస్తున్నారు . ప్రభుత్వ ఆదాయాన్ని ఏ విధంగా కొల్లగొట్టాలో ఆ విధంగా ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారం నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వ ఖజానాకు గండి పెడుతున్నారు. ఆ రీతిలోనే ప్రభుత్వానికి అధిక వనరులను కల్పించే క్వారీల నిర్వహణ ఒకటి ఈ క్వారీలకు సంబంధించి ప్రభుత్వం నిబంధనలను ఉన్నాయి. ఆ నిబంధనలను సమదిత భూగర్భ గనుల శాఖ అధికారులు పర్యవేక్షించి ప్రభుత్వ నిబంధనలను పటిష్టంగా అమలు చేయవలసి ఉంటుంది. అయితే జిల్లా వ్యాప్తంగా క్వారీ లను నిర్వహిస్తున్న యాజమానులు తూచా తప్పకుండా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి క్వారీలను నిర్వహించవలసి ఉంటుంది. అయితే జిల్లాలో అధిక శాతం ప్రభుత్వ నిబంధనలకు విస్మరించి తమకు అండగా ఉన్న పెద్దల అండదండలతో అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ కోట్లకు పడగలుతున్నారు. అందులో ప్రముఖంగా సుమారు 15 సంవత్సరాలకు పైగా చిత్తూరు జిల్లా గుడిపాల మండలం పరిధిలోని పశుమంద గ్రామానికి సమీపంలో ఉన్న ఓ భారీ నల్ల రాతి క్వారీ నిర్వహణలో ఆ క్వారీ యజమాని ప్రభుత్వా నిబంధనల అనుసరించ కుండా అనుమతి పొందిన ప్రాంతంలో కాకుండా ఆ ప్రాంతానికి పరిసర ప్రాంతాల్లో కూడా అనధికారకంగా తవ్వుతూ కోట్ల రూపాయలను ఘటిస్తున్నాడు. అలాగే భారీ స్థాయి స్వరంగా మార్గాలను తలపించే మిగతా 5లో..

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంభందించిన స్థలం ఓ వ్యక్తి కబ్జా చేయడమే కాకుండా ఆ స్థలానికి తప్పుడు రెవెన్యూ రికార్డులను సృష్టించుకుని ప్లాట్లు వేసి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కూడా కలిపి విక్రయిస్తున్న విషయమై స్థానిక తహశీల్దారుకు గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది ఫిర్యాదు చేశారు. పాఠశాలకు సంబంధించిన స్థలం కబ్జా అయితే మొదటగా స్పందించవలసిన పెద్దపంజాణి విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంతవరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారులు దీనిపై స్పందించకపోవడంతో దీనిలో స్థానిక విద్యాశాఖ అధికారులు మిగతా 2లో..



## పాఠశాల స్థలం కబ్జా వెనుక
# విద్యాశాఖ?

పాఠశాల స్థలం కబ్జాపై స్పందన లేని విద్యాశాఖ అధికారులు

## పాఠశాల స్థలం కబ్జా వెనుక విద్యాశాఖ?

మొదటిపేజీ తరువాయి

కుమ్మకయ్యారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సుమారు 650మంది విద్యార్థులు చదువుతున్న పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న స్థలం కబ్జాకు గురైందని స్థానిక ప్రజలు పాఠశాల సిబ్బంది తహసిల్దార్ కు పోలీసులకు ఫిర్యాదు చేసినా మండల విద్యాశాఖ నుండి నామమాత్రమైన స్పందన కూడా లేకపోవడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు. అక్రమార్కులకు అండగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని కూడా బలంగా చర్చించుకుంటున్నారు. కబ్జా విషయమై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న రెవెన్యూ సిబ్బందిపై కూడా మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదట స్పందించ వలసిన విద్యాశాఖ అధికారుల తీరుపై కూడా మండల ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల స్థలం కబ్జా విషయమై స్పందన లేని రెవెన్యూ, మండల విద్యాశాఖ అధికారులు స్థానికంగా పరిష్కారం చూపడంలో విఫలం అవడంతో ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసేందుకు మండల ప్రజలు సంసిద్ధమవుతున్నట్లు తెలిసింది.

## స్వామిత్ర సర్వే ప్రారంభం

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం రాజుపల్లి పంచాయతీ కమ్మినయనపల్లి గ్రామంలో భూసర్వే తరహాలో స్వామిత్ర సర్వే ఆదివారం ప్రారంభమైంది.గ్రామ కంఠాలు, ఇతర స్థలాల్లో నిర్మాణాలు, పశువుల శాలలను స్వామిత్ర సర్వే చేసి గుర్తించి హక్కు పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రిజ్వానా తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో కృష్ణంరాజు, విలేజ్ సర్వేయర్ సురేష్, ఇంజనీరింగ్ సహాయకులు శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి జైకృష్ణ, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, మంజునాథ రెడ్డి, నాగరాజ్ యాదవ్, ప్రవీణ్ కుమార్,అమరనాథ్, హరి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువుల చెట్టు నీడలో అంటూ రాజకుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కార్వేటి నగరం లో పదో తరగతి 2000 - 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకొని అప్యాయంగా పలకరించుకున్నారు.తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమావేశానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పాఠాలను నేర్పించిన గోవింద స్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం, రమేష్ బాబు, భారతి, పెరీ స్వామి, ఉపాధ్యాయులను సత్కరించారు. పూర్వ తమ విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు.



# ఇంగ్లీషు స్కిల్స్‌పై ఆన్‌లైన్ తరగతులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్యలో ఇంగ్లీషు స్కిల్స్ పై ఆన్లైన్ తరగతులు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యక్రమంలో భాగంగా విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తిరుచానూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో 100 మంది ఉపాధ్యాయులకు ఆ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఒకరోజు ఉచితంగా ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ పై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ విచ్చేసి కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని తరగతులు విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన వల్ల ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరమన్నారు. దీని కొరకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ తరగ తులు శిక్షణ ఉపాధ్యాయు లకు స్పీకింగ్ స్కిల్స్ పెంచు కోవడానికి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. సమగ్ర శిక్ష తిరుపతి అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఇంగ్లీష్ ప్రాధాన్యత అంతర్జాతీయ స్థాయిలో ఎక్కువ అవ్వడం వల్ల విద్యార్థులకు వేరే బోధనపరంగా బోధించడంలో చాలా మెలుకులు అవసరం అన్నారు. కావున ఇటువంటి శిక్షణలను ఉపాధ్యాయులందరూ వినియోగించుకోవాలన్నారు. రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులందరికీ కూడా ఇంగ్లీష్ పరిజ్ఞానం పెంపొందించి ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో అనర్గళంగా తప్పులు లేకుండా మాట్లాడానికి ఉపయోగపడు తుందని తెలిపారు. తమ సంస్థ ద్వారా ఉచితంగా ఇస్తున్న శిక్షణను జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ వినియోగించుకొని పేద విద్యార్థుల భవిష్యత్తులకు బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఇందులో జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్స్, సెకండరీ గ్రేడ్, ఇతర డిపార్ట్మెంట్ నుండి కూడా పలువురు శిక్షణ పొందారు. సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు కె.డి.సారథి మరియు చంద్రశేఖర్ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, సహోపాధ్యాయులు లీల ప్రతాప్ పాల్గొన్నారు.



# పొన్నా యుగంధర్‌కు పీపుల్స్ లీడర్ అవార్డు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు మరియు రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ కు పీపుల్స్ లీడర్ అవార్డును న్యూఢిల్లీలో అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఎదుటివారి కష్టాన్ని తన కష్టంగా భావించి నిరుపేదల పక్షాన నిలబడుతూ, అహర్నిశలు వారి సంక్షేమం కోసం పరితపిస్తూ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ప్రయాణం చేస్తూ, ఆయన ఆశయ సాధన కోసం అహర్నిశలు నియోజకవర్గంలో ప్రజాసేవ అందిస్తున్న న్యూఢిల్లీలోని హయ్యత్ సెంట్రిక్ హెటల్లో జరిగిన గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ ప్రధాన ఉత్సవంలో జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిని పద్మశ్రీ అవార్డు గ్రహీత సైనా నెహ్వాల్ చేతుల మీదుగా.,రాజకీయరంగంలో అందించినటు వంటి సేవలకు గాను "పీపుల్స్ లీడర్ అవార్డు అందుకున్న సందర్భంగా.,జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తరపున హార్దిక హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



# ఘనంగా రామకృష్ణారెడ్డి వర్ధంతి

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోయకొండ ఆలయ మాజీ చైర్మన్ దివంగత గువ్వల రామకృష్ణారెడ్డి వర్ధంతిని స్థానిక బస్టాండ్ నందు ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అనూస్ రాయల్, అర్జున్ రాయల్, మని సింగ్, ఆవుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన తుది శ్వాస విడిచేంతవరకు పార్టీని విడలేదని ప్రజలందరి తలలో నాలుకలా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం బస్టాండ్ నందు ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వారి పల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, ముని వెంకటప్ప, కుమార్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం వద్ద అర్కోణం చెందిన శారద సుకుమార్ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఛలో విశాఖ విజయవంతం చేద్దాం

**- చంద్రగిరి జనసేన ఇన్చార్జి దేవర మనోహర్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఛలో విశాఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఆగస్టు 30న జరగబోయే "విస్తృత స్థాయి కార్యకర్తల మహాసభ" ఏర్పాట్లపై సమగ్ర ప్రణాళికలు ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరుకానున్న ఈ మహాసభ చరిత్రాత్మకంగా నిలుస్తుందని, ప్రతి నియోజకవర్గం నుండి విస్తృత స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, జిల్లా మరియు రాష్ట్ర నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరై విశాఖ సభ విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లపై సూచనలు అందించారు.




# ఇంటర్ నాన్ టీచింగ్ నూతన కార్యవర్గం ఎంపిక

## జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రాజనాల విశ్వేశ్వర్‌రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపికైంది. ఈ మేరకు ఆదివారం యూత్ హాస్టల్లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గం ఎంపికకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర జి జి ఎల్ ఏ అధ్యక్షులు రవి, ఏపీజిఈఏ అధ్యక్షులు జివిస్టి అధికారి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మీపతి ఎన్నికల అబ్జర్వర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రాజనాల, కార్యదర్శిగా విశ్వేశ్వరరెడ్డి, గౌరవాధ్యక్షులుగా మాధవనివాస్, నజీర్, మహిళా కార్యదర్శిగా శిరీష, కార్యనిర్వాహక కార్యదర్శిగా మునిశంకర్ రెడ్డి, చరణ్, ప్రతాప్ గాంధి, లక్ష్మీనారాయణ, మంజునాథ్, సహాయ కార్యదర్శులుగా ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, రాగ దీప్తి, మనోజ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపికైన కార్యవర్గానికి అతిథులు ఘనంగా సత్కరించి అభినందించారు.



# అనాలోచితమైన నిర్ణయాలు వలన నిరుపేదలకు ఇబ్బందులు

**– శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో గత వైయస్సార్ పార్టీ పాలకులు పరిపాలనలో కబ్జాలు కూల్చివేత**




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో గత వైయస్సార్ పార్టీ పాలకులు వెలుబడిలో ప్రభుత్వ అవసరాలకు కేటాయించిన భూములలో నిర్మించిన ఇల్లులు, బేస్మెంట్లు, రేకుల ఇల్లులు అక్రమ కట్టడాలు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్, తాహసిల్దార్ జయచంద్ర రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అక్రమ కట్టడాలు పూర్తిగా తొలగించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ పార్టీ పరిపాలనలో పట్టాలు ఇచ్చిన అధికారులు, విక్రయించిన ప్రజా ప్రతినిధులు. వైయస్సార్ పార్టీ దళారులు దర్జాగా తిరుగు తున్నారు. కొనుగోలు చేసి ఇల్లులు నిర్మించు కున్న పేదలు లబోదిబోమని శాపనార్థాలు పెడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో విచ్చలవిడిగా రోడ్లు, కాలువలు, ప్రభుత్వ అవసరాలకు కేటాయించిన భూములలో ఇష్టానుసారంగా కబ్జాలు చేసి విక్రయాలు జరపడం జరిగింది. వైయస్సార్ పార్టీ పరిపాలనలో విక్రయాలు జరిపిన వారు దర్జాగా తిరుగుతున్నారు. కొనుగోలు చేసిన పేదలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అనాలోచిత నిర్ణయాలు వలన నిరుపేదలు నష్ట పోవలసి వస్తున్నది. దీని ఫలితంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేదలు తిరగబడుతున్నారు. విక్రయాలు జరిపిన వారిపై చర్యలు తీసుకుని కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాలని పలువురు





మేధావులు తెలియ జేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతితులు వాస్తవాలు తెలుసుకొని పేదలకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వాస్తవాలు పరిశీలించి నిరుపేదలకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. వైయస్సార్ పార్టీ పరిపాలనలో ఇదే రెవెన్యూ అధికారులు ఇల్లులు, బేస్మెంట్లు నిర్మిస్తూ ఉంటే దగ్గరుండి సపోర్ట్ చేశారు, ప్రస్తుతం అదే అధికారులు పేదల ఇల్లు కూలగొడుతుంటే ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని, పేదలకు న్యాయం చేయాలని బాధితుల కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేయాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రత్నాకర్




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ఎస్సీ వర్గీకరణ పేరిట దళితుల ఐక్యతను దెబ్బ తీసేందుకు దేశ వ్యాప్త కుట్ర జరుగుతోం దని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రత్నా కర్ అన్నారు. చిత్తూరు ఏ పీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కుట్రలో చంద్రబాబు నాయుడు భాగస్వామి గా మారినట్లు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గం పై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయనీ వాపోయారు. జగన్మోహన్ రెడ్డి దీనిపై కనీసం నోరు మెదపకపోవడం దురదృష్టకరం అన్నారు. జగన్ ఈనాటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం, అత్యంత బాధాకరం అన్నారు. కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశాన్ని విభజించి, దేశాన్ని అమ్ముకునే పనిలో బిజెపి ఉందని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ పేరుతో ఎస్సీలు కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణను తెర పైకి తేవడం జరిగిందనీ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ తప్పు అని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే అని డిమాండ్ చేసారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించేంతవరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుందనీ చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు దేవా, ఉదయ్ కుమార్, సంతోష్ కుమార్, మహాసముద్రం కృష్ణ, బుల్లెట్ బాబు, పూతలపాటి ఏసు తదితరులు పాల్గొన్నారు.



## కూరపాటి శంకర్ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు

**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డిని సత్యవేడు పట్టణానికి చెందిన టిడిపి నాయకులు వాసు,కార్తీక్ కలిశారు.ఆదివారం తిరుపతిలో స్థానిక టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాసు,కార్తీక్ ఇరువురు వారి అనుచరులతో శంకర్ రెడ్డిని కలిశారు.ఈ నేపథ్యంలో వారు శంకర్ రెడ్డికి సాలువ కప్పి పూల బొకేతో సన్మానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ టిడిపి కార్యక్రమ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వరిస్తున్న కూరపాటి శంకర్ రెడ్డితో కలిసి ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా నాయకులు వాసు,కార్తీక్ స్పష్ట చేశారు. తమ ప్రాంతంలో పార్టీ పటిష్టత కోసం,స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ విజయ దుందుభి మోగేల సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.అదే సమయంలో క్షేత్రస్థాయిలో టిడిపి విజయానికి కృషి చేస్తున్న వారిని గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని టిడిపి సమన్వయకర్త శంకర్ రెడ్డిని కోరారు.

## బాలిరెడ్డిపాలెంలో అమ్మవారికి విశేష పూజలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని నేతగాని హరిజనవాడ గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి గ్రామస్తులు 58 కళశాలతో విశేష అభిషేకాలు నిర్వహించి, అమ్మవారికి హెూమములు జరిపించారు. గ్రామస్తులందరూ కలిసి గ్రామ పొంగళ్ళు పెట్టుకొని, మొక్కుబడులు తీర్చుకున్నారు. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసర ప్రాంతాలు మార్మోగింది. గ్రామ పెద్దల పర్యవేక్షణలో యువత విశేషంగా పాల్గొని విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, పసుపు,కుంకుమ పంచిపెట్టారు.



## కోలా ఆనంద్‌కి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి బలిజ సోదరులు కోలా ఆనంద్ కుమార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులగా ఎన్నికైన సందర్భంగా శ్రీకాళహస్తి బలిజ కుటుంబం పెద్దలు ఆదివారం కోలా ఆనంద్ కుమార్ బలిజ కులస్తులు ఘనంగా శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ కోలా ఆనంద్ ఈ స్థాయి చేరినందుకు మాకు చాలా సంతోషంగా, గర్వంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరా లను అధిరో హించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిద్దులు ప్రసాద్, ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, గంగలపూడి సుబ్బారావు, నరేంద్రబాబు, సూరగారి రమేష్, పసుపు లేటి గిరిధర్, బొక్కిసం మునిసుభయ్య, టౌన్ బ్యాంక్ భాస్కర్, ఏ ఎస్ ఐ ప్రసాద్, పురుషోత్తం బాబు, కప్పా హరికృష్ణ, మేస్త్రి ఆనంద్, పసుపులేటి నవీన్ కుమార్, జాజాల ముని, రమణ గారి అనిల్, సాగి సతీష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులసంఘం నూతన సభ్యుల చేరికకు అవకాశం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బిఎంఎస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర మత్స్యకారుల సొసైటీ అధ్యక్షులు టి కృష్ణమూర్తి మాట్లాడుతూ మత్స్యకారుల నూతన సభ్యుల చేరికకు యువతకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులుగా చేరడానికి మత్స్య శాఖ వారి నుండి శిక్షణ తరగతులు నిర్వహించి అందులో నైపుణ్యం కలిగిన వారికి ఈ అవకాశం కల్పిస్తున్నామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో దొరస్వామి వైస్ ప్రెసిడెంట్ ,పులిచెర్ల రాఘవ ప్రధాన కార్యదర్శి, కామేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ,కమిటీ సభ్యులు ప్రకాష్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## స్వయంభు వైష్ణవి దేవికి పంచామృతం అభిషేకాలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లిమండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో భాద్రపద మాసం పాడ్యమి రోజున అమ్మ వారికి ఆలయ ప్రధాన అర్చకరాలు శ్రావణి ఆధ్వర్యంలో పూజలు మరియు పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ రంగుల పుష్పాలతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మదనపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా మదనపల్లికి చెందిన మంజునాథ్ ధర్మపత్ని ప్రతిమగ వ్యవహరించారు.

### సచివాలయ సిబ్బంది ద్వారా

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సివిల్ సప్లై ద్వారా నూతన రేషన్ కార్డులను ఆధునికరించి స్మార్ట్ కార్డులుగా వాకాడు మండలానికి 12,259 రేషన్ స్మార్ట్ కార్డులు రావడం జరిగిందని వాకాడ మండలం డిప్యూటీ తాసిల్దారు రఫీ తెలిపారు.తిరుపతి జిల్లా కలెక్టర్ ఉత్తరవుల మేరకు సోమవారం నుంచి ఆయా గ్రామ సచివాలయ కార్యాలయాల ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారులకు సామాగ్రి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు దుస్తులు, షూలు వితరణ చేశారు. బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఈనెల 29, 30, 31 తేదీలలో ప్రకాశం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు. వారి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు కావలసిన క్రీడా దుస్తులు పసుపులేటి కోదండరామయ్య, పసుపులేటి పార్థసారథి విరాళంగా ఇవ్వడం జరిగింది, క్రీడాకారులు ఉద్దేశిస్తూ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి రాష్ట్ర స్థాయిని ఉంటే జాతీయ స్థాయికి ఎదగాలని మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని క్రీడా ఉద్యోగ విద్య అన్ని రంగాల్లోనూ ఉండాలి అన్ని వీరికి మా ట్రస్ట్ నుంచి ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావు, చిత్తూరు జిల్లా బాల్బేట అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట స్వామి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభం

**క్రీడలను ప్రొత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**గ్రామీణ ప్రాంతాల లోని క్రీడాకారులు ప్రతిభ చాటాలి**

**కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**ప్రతి ఏడాది ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహణ**

**శాప్ ఎండి గిరీష్ కుమార్**

**రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు సిద్ధం**

**శాప్ చైర్మన్ రవి నాయుడు**

**క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి**

**హీరో నారా రోహిత్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో క్రీడాకారులను క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈనెల 29న జాతీయస్పోర్ట్స్ డేను పురస్కరించుకొని తారకరామా స్టేడియంలో రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీలు ఆదివారం శాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, శాప్ ఎండి గిరీష్ కుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి



నాయుడు ముఖ్యఅతిథులుగా హాజరై రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్షిప్ 2025క్రీడాలను అధికారకంగా ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులను క్రీడలవైపు ప్రోత్సహించి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయిలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. తిరుపతిలో క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు 30ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియంను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సుమారు 450 పోస్టులు మెగా డీఎస్సీలో అభ్యర్థులకు ఉద్యోగాలు దక్కడం సంతోషకరమన్నారు.

**గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు ప్రతిభ చాటాలి : జిల్లా కలెక్టర్...** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చి ఒలంపిక్స్, కామన్వెల్త్ గేమ్స్, నేషనల్‌స్పోర్ట్స్‌లో రాలించాలని గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మూడు రోజులు పాటు జరుగుతున్న క్రీడా పోటీలలో క్రీడాకారులు అందరు పాల్గొని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గతంలో రాష్ట్రస్థాయి కార్యక్రమాలు మాత్రమే జరిగేవని ప్రస్తుతం జిల్లాలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ కార్యక్రమాలకు తిరుపతి వేదికగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇందులో ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్బాల్ హాకీ, కబడ్డీ, కోక, షటిల్ వంటి పది రకాల క్రీడలు నిర్వహించబడతాయన్నారు.

**ప్రతి ఏడాది ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహణ: శాప్ ఎండి...** అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు ఇకపై ప్రతి ఏడాది పెద్ద ఎత్తున నిర్వహణ చేపట్టేల అన్నదే శాప్ లక్ష్యమని శాప్ ఎండి గిరీష్‌కుమార్ తెలిపారు. పది రోజులు పాటు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. 1300మంది క్రీడాకారులు జిల్లాలోని వివిధ జోన్ల నుంచి ఇందులో పాల్గొన్నారని, ముగింపు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు తిరుపతిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రైస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఏడాది ధ్యానచంద్ జయంతిని పురస్కరించుకొని క్రీడాపోటీలు జరుపుకోవాలన్నారు.

**రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు సిద్ధం : శాప్ చైర్మన్...** రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృఢ సంకల్పంతో సిద్ధంగా ఉన్నారని శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. ప్రతి ఏడాది ఆగస్టు 29న హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ను గుర్తు చేసుకుంటూ నేషనల్ స్పోర్ట్స్ డేను దేశంలో నిర్వహించడం అభినందనీయమని, అందులో భాగంగా మన రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రస్థాయి నుంచి అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు శాప్ ఆధ్వర్యంలో ప్రారంభించామన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని మొదటగా విజయవాడ, విశాఖపట్నంలో నిర్వహించాలని అనుకున్నామని, అయితే క్రీడాకారులకు వసతి కల్పించడంలో ఇబ్బంది ఉన్నందున తిరుపతి జిల్లా కలెక్టర్, ఏండి సహకారంతో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని తమకు పూర్తిగా సహకారం అందించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



**క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి: హీరో నారా రోహిత్...** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన క్రీడాపాలసీని అభినందిస్తూ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో రాణించాలని సినీ హీరో నారా రోహిత్ ఆకాంక్షించారు. క్రీడా శాఖ మంత్రి, శాప్ చైర్మన్‌లు క్రీడలకు అత్యంత ప్రాధాన్యతిస్తున్నారని తెలిపారు. యాదవ్ కార్పొరేషన్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్లు మాట్లాడుతూ క్రీడాకారులకు శారీరిక దారుఢ్యంతో పాటు మానసికదారుఢ్యం కూడా కలిగి ఉండాలన్నారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్షిప్ కప్ నేషనల్ స్పోర్ట్స్‌డే ఇక్కడ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్, స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్, క్రీడాకారిణి రజిని, డిఎస్‌సిఓ శశిధర్, క్రీడాకారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# తిరుపతి ఐఐటీలో గుజరాత్ ఎంపీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఐఐటిలో గుజరాత్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ హేమాంగ్ జోషి డీకోడింగ్ డెమోక్రసీ ఎ కన్వర్సేషన్ ఆన్ పాలసీ, పాలిటిక్స్ అండ్ గవర్నెన్స్ ప్రసంగించారు. ఐఐటి తిరుపతిలో మానవీయ శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు విభాగం, ది పాలసీ క్లబ్ ఆఫ్ ఐఐటి తిరుపతి సహకారంతో, గుజరాత్ వడోదర లోక్‌సభ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యుడు డాక్టర్ హేమాంగ్ జోషితో ఐఐటి తిరుపతిలో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విద్యార్థులు కోసం ఒక ఆకర్షణీయమైన ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది. ప్రజాస్వామ్యం, పాలన, ప్రజా విధానం యొక్క డైనమిక్స్‌పై చర్చలో ఆయన విద్యార్థులు, అధ్యాపకులు, విధాన ఔత్సాహికులను నిమగ్నం చేశారు. మొత్తం సెషన్‌ను ఐఐటి తిరుపతి డైరెక్టర్-ఇన్-చార్జ్ ప్రొఫెసర్ శశిధర్ గుమ్మా మోడరేట్ చేశారు. ఫిజియోథెరపీ, మానవ వనరుల నిర్వహణ, విద్యార్థి నాయకత్వంలో గొప్పనేపథ్యం కలిగిన మొదటిసారి రాజకీయ నాయకుడైన డాక్టర్ జోషి తన స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. తన తల్లిదండ్రులను ఒప్పించడం నుండి, తన వైద్య బ్యాచిలర్ తర్వాతలో మాస్టర్స్ చేయమని ఒప్పించడం వరకు, 50,000 మంది విద్యార్థులను ప్రభావితం చేసిన వడోదర మున్సిపల్ కార్పొరేషన్ ఎడ్యుకేషన్ కమిటీ వైస్ చైర్మన్‌గా తన ఎదుగుదలను ఆయన హైలైట్ చేశారు. రాజకీయ కుటుంబ వారసత్వం లేకుండానే ఆయన తన ఎదుగుదలను హైలైట్ చేశారు. యువతకు సాధికారత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపిందని, 1 లక్ష మంది రాజకీయేతర వ్యక్తులను దేశ నిర్మాణంలో అనుసంధానించాలన్న ప్రధానమంత్రి పిలుపును ఆయన ప్రస్తావించారు. కార్పొరేట్ హెచ్‌ఆర్ పాత్ర నుండి ఎంపీగా మారిన తర్వాత ఆయన ఈ మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఈ సెషన్‌లో విధాన విశ్లేషణలో లోతైన అధ్యయనం జరిగింది. వ్యక్తి-కేంద్రీకృత విధానాల కంటే వ్యవస్థ-ఆధారిత పాలన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు, 2024 వీక్షిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి ప్రజా విధానంలో యువ మనస్సుల అవసరాన్ని ఆయన మరింతగా హైలైట్ చేశారు. డాక్టర్ జోషి పబ్లిక్ పాలసీ విద్యార్థులకు అభిప్రాయాలను వ్యక్తపరిచే కథనాలు కంటే ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో బహిర్గతం కావడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చివరి వ్యక్తిపై విధానాల ప్రభావాన్ని అంచనా వేయాలని సూచించారు. ప్రేరణాత్మక ప్రసంగంలో, ఆయన హాజరైన వారిని కంఫర్ట్ జోన్‌లకు మించి అడుగు పెట్టాలని కోరారు. ఇంకా, 2047 నాటికి సాంస్కృతికంగా బలమైన భారతదేశం కోసం తన దార్శనికతను కూడా ఆయన పంచుకు న్నారు. అంతర్-విభాగ సమన్వయాన్ని ప్రోత్సహించారు. పర్యావరణ ఆందోళనలు, విపత్తు నిర్వహణను ప్రస్తావించారు, విద్యార్థులను వ్యవస్థాగత మార్పును నడిపించడానికి ప్రేరేపించారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నేడు ఏఎంసి డైరెక్టర్ల ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేయండి







**గణపర్తి కిషోర్ నాయుడు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా చిట్టమూరు మండలానికి చెందిన నలుగురు తెలుగుదేశం పార్టీ, ఒక జనసేన నాయకులు నేడు సోమవారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో మండలంలోని మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి (మన్నెమాల), దొడ్డగ వెంకట రమణయ్య (మొలకలపూడి), చల్లా జ్యోతి (గుణపాడు), కల్లూరు క్రాంతి (తాడిమేడు), జనసేనకు చెందిన బసవనూరు భాస్కర్ (కోతలగుంట)లు వాకాడు ఏఎంసి ప్రాంగణంలో సోమవారం సాయంత్రం నిర్వహించనున్న ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా సుదీర్ఘకాలం కష్టపడి పదవులు ఆశించకుండా పార్టీ పటిష్టతకు పని చేసిన ఐదుగురు ఏఎంసి డైరెక్టర్లుగా ఎంపిక చేయడంపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# అనుమతి గోరంత... తవ్వుతున్నది కొండంత...

(మొదటిపేజీ తరువాయి)

విధంగా సుమారు 100 మీటర్లకు లోతులో కూడా గ్రానైట్ తవ్వకాలను చేస్తూ ఉన్నట్లు తెలిసింది. విలువైన గ్రానైట్లను కలిగి ఉన్న ఈ క్వారీలో ఏడాదికి కోట్ల రూపాయల వ్యాపారాలు జరుగుతున్నాయి. ప్రభుత్వానికి చెల్లించవలసిన ఫీజును చెల్లించకుండా అక్ర మార్గంలో రవాణా చేయడమే కాకుండా నిబంధనలను అతిక్రమించి కొండలను గుల్ల చేస్తున్నాడు. ఇతగాడి అక్రమాలను ప్రశ్నించే వారికి ఎంతో కొంత ముట్టజెప్పి తన అనధి కార నిర్వహణ నేటికీ కొనసాగిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ నిర్వాహకుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని తెలుస్తోంది. ఈక్వారీ నిర్వహణలో గత ప్రభు త్వంలో ఉన్న బడా నాయకుల నుండి చోటా నాయకుల వరకు భాగస్వాములుగా చేసు కొని కనివిని ఎరుగని రీతిలో సంపాదన అర్జిస్తున్నాడు. గత ప్రభుత్వాలలో చిత్తూరు నియోజకవర్గానికి చెందిన ఓ వైసీపీ నాయ కుని అండదండలతో తన వ్యాపారాన్ని విస్త రించిన ఆ క్వారీ యజమాని ఆ ప్రభుత్వానికి చెందిన వారికి ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన టక్కువమని వారు అడగకముందే కోట్ల రూపాయలను ఆ పార్టీ ఖర్చులకోసం ఇచ్చేవాడని కూడా స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆ వైసిపి పార్టీకి చెందిన నాయ కులు ప్రస్తుతం ఏ కార్యక్రమం చేపట్టిన ఆ కార్యక్రమాలకు కూడా ఇప్పటికీ అవసరమైన నిధులను సమకూరుస్తున్నాడని కూడా ఆరోప ణలు ఉన్నాయి. అంతేకాకుండా ఇతర ప్రాంతాం తిరుపతి పరిసర ప్రాంతంలో ఉన్న వైసిపి పార్టీకి చెందిన ఓ నాయకుడికి ఉప ఎన్నికల్లో సైతం పెద్ద ఎత్తున నిధులను సమకూర్చినట్లు తెలియ వచ్చింది. అలాగే ఆ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ క్వారీ నిర్వాహ కులపై ఎలాంటి చర్యలకు స్పందించకపోవ డంతో ఈ క్వారీ యజమాని గత ప్రభుత్వం లోని నాయకుల అండదండలతోనే నేటికీ తన అనధికార తవ్వకాలను కొనసాగిస్తూ గత ప్రభుత్వంలో సంపాదన కంటే ఈ కూటమి ప్రభుత్వ అధికారంలో కూడా అంతకు రెట్టిం పు ఆదాయాన్ని ఘటిస్తున్నాడని కూడా సమితి ప్రాంత ఇతర క్వారీ యాజమానులు గుసగుసలాడుతున్నారు.

ప్రభుత్వం మారి కూటమి ప్రభు త్వం ఏర్పడిన ఇతని ఆదాయానికి మాత్రం ఏమాత్రం డోకా లేదని ఈ నిర్వాహకులపై చర్యలు తీసుకునే కూటమి నాయకులే లేరని సంబంధిత ప్రాంత చిన్న చితక వ్యాపార స్తులు ఆరోపిస్తు న్నారు. అలాగే పశుమంద ప్రాంత సమీపంలో క్వారీని నిర్వహిస్తున్న యాజమానికి చిత్తూరు బెంగళూరు సమీపం లో మరో క్వారీలో కూడా ఇదే తరహాలో నిబంధనలను విస్మరించి తవ్వకాలను చేసే ప్రాంతం నుండి అనుమతిలేని మరో ప్రాంతంలో గ్రానైట్లను వెలికితీస్తూ ఉన్నట్లు అక్కడి ప్రాంత ప్రజలు కూడా ఆరోపిస్తు న్నారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఉండే ఈ క్వారీలో భారీ అవినీతి జరుగు తున్నట్లు సంబంధిత శాఖ అధికారులకు తెలిసిన వారు నిమ్మకు నీరెత్తినట్లు అతగాడు రహస్యంగా అందించే భారీ నజరానాలకు లొంగి ఆ క్వారీపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదని కూడా తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఆ యాజమానిపై చర్యలు తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎవరు సాహసించ పోకపోవడం బట్టి చూస్తే ఈతగాడు ఏ మేరకు ఆర్భాటాలు చేస్తున్నాడో తెలియకనే తెలుస్తోంది. అలాగే భూగర్భ గనుల శాఖలో కొంతమంది జిల్లా స్థాయి అలాగే రాష్ట్ర స్థాయి అధికారులకు ఈ వ్యవహారం తెలిసిన వారు ఏమాత్రం ఈ క్వారీల నిర్వహణపై కనీసం తనిఖీలు కూడా చేసిన పాపాన పోలేదు. ప్రధాన కారణం అతను వీరికి ప్రతి ఏడాది ఒకసారి ఇచ్చే భారీ మొత్తంలో నజరానా అని తెలుస్తోంది. అలాగే ఈ క్వారీ నిర్వాహకుడు సమీప ప్రాంతంలోని కొంత మంది గుండాలను తన అనుచరులుగా ఉంచుకొని తన గ్రానైట్లు రవాణా చేసేటప్పు డు ఆ వాహనాలకు రక్షకులుగా పంపుతు న్నాడని కూడా తెలియ వచ్చింది. ఇతర రాష్ట్రం నుండి వచ్చి ఆంధ్ర రాష్ట్రంలో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వా నికి, ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్న ఈ క్వారీ యాజమాని గురించి అతని అవినీతి త్రవ్వకాలపై చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యుల దృష్టికి కూడా కొంతమంది చర్యల కోసం తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ క్వారీ నిర్వహణ పై మరిన్ని కథనాలు నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో కూడా పాఠకుల ముందుకు తీసుకురానున్నది.

## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
# వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయ సందర్శన



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని సందర్శించారు. కమిటీ నిర్వాహకులు మంత్రి రాక సందర్భంగా ఘన స్వాగతం పలికి, కార్యాలయంలోని వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ, కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు వచ్చానని తెలిపారు. వినాయక చవితి హిందువుల అత్యంత ప్రధాన పండుగ. ప్రతి శుభకార్యం ముందు వినాయకుని పూజించడం మన సనాతన సంప్రదాయం. కొత్తగా చేసే పనులు విజయవంతం కావాలనే సంకల్పంతో వినాయకుని వ్రతం చేయడం ఆచారం. విద్యార్థులు కూడా పుస్తకాలను వినాయకుని వద్ద ఉంచి పూజించడం మన పూర్వీకుల నుండి వస్తున్న విశేష ఆచారం అని పేర్కొన్నారు. తిరుపతిలో పెద్దఎత్తున వినాయక నిమజ్జనోత్సవ కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ శాఖలను ఒకే వేదికపైకి తెచ్చి సామూహిక నిమజ్జనోత్సవం నిర్వహిస్తున్నందుకు కమిటీ వ్యవస్థాపకుడు, కన్వీనర్ సామంచి శ్రీనివాస్‌ను మంత్రి అభినందించారు. గత 24 ఏళ్లుగా ఈ మహోత్స వాన్ని విజయవంతంగా కొనసాగించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గుండాల గోపినాథ్, ఊకా విజయ కుమార్, చెన్నం నవీన్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రామకృష్ణ, రెడ్డిబాబు, ఆనంద్, వాసు, గోపి ప్రసాద్, దామ వంశీ, గంటసాల కృష్ణ, చెంగరెడ్డి, శేఖర్, డాక్టర్ నరేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత
# శ్రీకృష్ణుని కల్యాణోత్సవం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని మండలంలోని కత్తి రెడ్డి పల్లి గ్రామంలో 11రోజులుగా శ్రీకృష్ణాష్టమి వేడు కలు ఘనంగా చేపట్టారు. చివరి రోజున ఆది వారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని కల్యాణ స్వామి వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు చేపట్టారు. స్వామివారి ఉత్సవానికి ఉభయదారులుగా వ్యవహరించిన మల్లికార్జున రెడ్డి కుటుంబీకులు స్వామి వారి కళ్యాణోత్స వాన్ని ఘనంగా చేపట్టారు. అలాగే సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని పటం మెరువని కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. దీంతో గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణ వైభోగం పండుగ వాతావరణం నెలకొంది. వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే కృష్ణాష్టమిలో భాగంగా పలు సంస్కృత కార్యక్రమాల్లో చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.





# పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా

### 40 లక్షల విలువచేసే 53 మోటార్ సైకిల్ స్వాధీనం... పాత నేరస్థుడు అరెస్ట్
### జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జైలు నుండి విడుదలైన పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘ పెట్టామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు తెలిపారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు కొత్త వీధికి చెందిన 39సంవత్సరాల కుమార్ ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితున్ని తిరుచానూరు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ద్విచక్ర వాహనాల రికవరీ, నిందితుడి వివరాలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో మీడియాకు వివరించారు. తిరుచానూరు కొత్త వీధికి చెందిన ముని కృష్ణారెడ్డి కుమారుడు కుమార్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో మోటార్ సైకిల్ దొంగతనం కేసులు నమోదయ్యాయి. తిరుచానూరు తిరుపతి రూరల్ చంద్రగిరి ఈస్ట్ వెస్ట్ అలిపిరి యూనివర్సిటీ పోలీస్ పోలీస్ స్టేషన్ తో పాటు శ్రీకాళహస్తి వన్ టౌన్, టూటౌన్ పరిధిలో 53 మోటార్ సైకిల్ లను కుమార్ దొంగలు ఇచ్చినట్లు విచారణ లో తేలింది. కోటి విలువ సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. తిరుచానూరుకు చెందిన చంద్రశేఖర్ తన ద్విచక్ర వాహనం ఎవరో దొంగలించారని తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రగిరి డిఎస్పి ప్రసాద్ నేతృతంలో తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఎస్సైలు జగన్నాథరెడ్డి అరుణ సాయినాథ్ చౌదరి ప్రత్యేక పోలీస్ సిబ్బంది తో టీంలుగా ద్విచక్ర వాహనాలు దొంగను చంద్రగిరి బైపాస్ రోడ్డులో వార్తా క్రాస్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చిన కుమార్ను అదుపు లోకి తీసుకోవడంతో అసలు విషయం బయటపడిందన్నారు. కుమార్ దుర్వ్యసనా లకు అలవాటు పడి సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తూ వచ్చే ఆదాయం సరిపోకపోవడం తో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు అలవాటు పడ్డాడు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పాత నేరస్తులపై ప్రత్యేక టీములతో నిగా పెట్టా మని చెప్పారు. నిందితు డు కుమార్‌పై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో దొంగ తనాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఎస్సైలు జగన్నాథ్ రెడ్డి అరుణ సాయినాథ్ క్రైమ్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. కేసులను ఛేదించ డంలో ప్రతిభ కనబరిచిన తిరుచానూరు ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ ఎస్ఐలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినం దించి రివార్డులను ప్రకటించారు.



## అసాంఘిక శక్తుల కార్యకలాపాలకు అడ్డుకట్ట : ఎస్ఐ

**గూడూరు, మేజర్‌న్యూస్:** అసాంఘిక శక్తులకు తావు లేదని వాళ్ల కార్యకలాపాలకు అడ్డు కట్ట వేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం వేకువ జామున డిఎస్‌పి ఆదేశాలతో చిల్లకూరు శంకర గిరిజనకాలనీ, వైఎస్స్ ఆర్ కాలనీల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక పనులను నిరోధించే దిశగా నేరాల నియంత్రణకు పోలీసులు బృందాలుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల కౌన్సెలింగ్ నిర్వహించబడింది. రికార్డులు పరిశీలించి, నవీకరించబడ్డాయి. రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతి భద్రతలు విఘాతం కల్గిస్తు కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు గొడవలు, తగువులు లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని ఎస్ఐ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టిన పక్షంలో వెంటనే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



## కాలనీలో సమస్యలపై దృష్టి పెట్టండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో రామలింగయ్య కాలనీ వద్ద ఉన్న జగనన్న లేఔట్‌లో సమస్యలపై దృష్టి పెట్టాలని గిరిజనలు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిని కలసి 40 ఇళ్ళపైగా జీవనం సాగిస్తున్న తమ కాలనీ సమస్యలపై ఏకరువు పెట్టారు. ఇంకా పక్కా గృహాలు నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. రోడ్లు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని చినుకు పడిందంటే చాలు పాఠశాలకు పిల్లలు ఈ రోడ్డుమీద పోవాలన్నా కూడా చాలా ఇబ్బందికరంగా మారింది అంటూ వాపోతున్నరు. కాలనీల వాసులు ఆవేదనపై స్పందించిన మట్టం శ్రావణి ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే మీ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.



## మెగా డీఎస్సీలో ఫేక్ సర్టిపికేట్లు సంగతేమిటి?

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డీఎస్సీ క్రీడా విభాగం కోటాలో ఎన్నో అవకతవకులు జరిగియాని, ఫేక్ ధృవపత్రాలతో ఎంతో మంది ఉద్యోగాలు సాధించారని జోడో జిల్లా కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం శ్యాప్ ఛైర్మన్ రవినాయుడుకు ఆయ బహిరంగ లేఖ సందించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ డీఎస్సీ క్రీడా విభాగంలో ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్న సుమారు 889 మంది అభ్యర్థులు దొంగ సర్టిఫికేట్లు పొందిన వారు ఉన్నారని శ్యాప్ ఛైర్మన్ స్వయంగా పలు ప్రసార మాధ్యమాలలో వార్తలు రావడం దారుణమన్నారు. క్రీడలే జీవితంగా జీవనం సాగిస్తున్న వారికి ఇలాంటి దొంగ సర్టిఫికేట్లతో తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. దొంగ సర్టిఫికేట్లపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జూడో ఛాంపియన్ షిప్ 2015లో జరిగింది అంతా ఫేక్ అని ఆవేదన వ్యక్తం చేశారు.

## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పెండింగ్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగుల నరకం అనుభవిస్తున్నారని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథం డిమాండు చేశారు. ఈ మేరకు స్థానిక బైరాగిపట్టెడలోని ఎస్టీయూ భవన్లో జరిగిన జిల్లా ద్వితీయ స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు పెండింగ్ బకాయిలు రాకపోవడంతో దుర్భర స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు రమేష్‌బాబు, ఆర్థిక కార్యదర్శి కఠారి మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదక కార్యవర్గ సభ్యులు గురు ప్రసాద్, జిల్లా మహిళాకార్యదర్శి రేణుకాదేవి, కౌన్సిలర్లు రామాంజనేయులు, వేణుగోపాల్, హరికృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లేశ్వర్, గుమ్మడి మురళి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర, శ్యామసుందర్, వాసు, వెంకటరమణ, చెంచురత్నం, సుధాకర్ పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.




## వృక్ష సంపద పెంపొందించక పోతే మానవ మనుగడకు ముప్పే

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అటవీభూముల్లో అడవుల పునరుద్ధరణకు ప్రణాళిక రూపొందించి, ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించాలని ఏకవీర సేవాఫౌండేషన్ సభ్యులు సంకల్పించారు. సామాజిక అడవుల పెంపకం, ఆవాస ప్రాంతాల్లో ఉష్ణో గ్రతలు తగ్గించడానికి ఉపయోగపడితే.. అడవుల పెంపకం మొత్తం వాతావరణంలోనే మార్పు తెస్తుందని, వర్షాలు బాగా కురవడానికి జీవ వైవిధ్యానికి దోహద పడుతుందని ఫౌండేషన్ సభ్యులు చెప్పారు. ఆదివారం ఉదయం రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు కట్ట సమీపాన యోగుల పర్వతంపైన రావి చెట్లు, మర్రి చెట్లు ఇతర చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో శివ, ప్రవీణ్, గంగాధర్, వెంకటేష్, సాయి, సదా, హరి పాల్గొన్నారు.



## సైన్స్ పట్ల అవగాహనతో మూఢనమ్మకాల నిర్మూలన : మాజీ ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని తీసుకువెళ్లి సైన్స్ పట్ల అవగాహన కల్పించాలని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేయాలని అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని మాజి ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆదివారం విశ్రంత ఉద్యోగుల భవనంలో జన విజ్ఞాన వేధిక గూడూరు శాఖ నిర్వహించిన జిల్లా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ జిల్లా మహాసభలలో బాలసుబ్రహ్మణ్యం జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచార సంస్థగా ఉండాలని ప్రజల్లో ఉన్నటువంటి మతాలను గౌరవిస్తూ మూఢనమ్మకాలను పోగొట్టాలని మతాల పేరుతో రాజకీయాలు చేస్తే వాటిని అడ్డుకోవాలని అదేవిధంగా గ్రామాలలో అందరూ చదువుకునే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు చదువుకుంటే సామాజిక బాధ్యత కలిగి సమాజ శ్రేయస్సుకు పాటుపడతారని అందుకు జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థలు మీకు అండగా ఉంటాయన్నారు. మంచి సమాజం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజ శ్రేయస్సు కై పాటుపడుతూ అందరి మన్ననలు పొందుతూ అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతుందని నేను కూడా జే.వి.వి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వారు చేసే కార్యక్రమాలకి నా సహకారం ఎప్పుడూ ఉంటుందని జనవిజ్ఞాన వేదిక సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. పట్టణ వీధుల్లో ప్లాస్టిక్ తయారు చేసే ఫ్యాక్టరీలను మూసివేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, రామ మోహన్, సుమన్ రెడ్డి, ఇబ్రహీం, శర్మ, అశోక్, తిరుపతి సూళ్లూరుపేట నాయుడుపేట అధ్యక్ష, కార్యదర్శులు, విద్యార్థులు జేవివి సానుభూతిపరులు పాల్గొనడం జరిగింది.




## భక్తిశ్రద్ధలతో వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యావారి కండ్రిగలో కొలువైన భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధన ఉత్సవాలను వారం రోజులు పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పాలంకరణలు చేపట్టి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు, భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు వెంకయ్య స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. 200 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## వృద్ధాశ్రమంలో మయూరి అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో గమళ్లపాళెంలో ఉన్న సాయిరామ్ వృద్ధాశ్రమంలో మయూరిశ్యామ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వృద్ధులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ప్రతి నెల ఇక్కడ ఒకరోజు మయూరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని కేర్ టేకర్‌కు సూచించారు.





## చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీస్సులు

**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:**

నాగలాపురం వెస్ట్ హరిజనవాడకు చెందిన మారి, సంధ్య దంపతులు కుమారుడు, కుమార్తె గౌతంకృష్ణ, అనుశ్రీల కేశఖండన శుభకార్యం నాగలాపురం ఆర్.ఎం.ఆర్ కళ్యాణ మండపం లో ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులు గౌతంకృష్ణ, అనుశ్రీలకు ఆశీస్సులు అందజేశారు. చిన్నారులు అష్ట ఐశ్వర్యాలు పొంది, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలో నోటిఫికేషన్ విడుదల శుభ పరిణామం

### ఎం.సుధాకర్ హర్షం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ సంస్థలో 10 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం శుభపరిణామం అని, అయితే ఈ నోటిఫికేషన్ వల్ల కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీఈసీఈఏ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ అభిప్రాయపడ్డారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాల వారీగా సమావేశాలు జరుగుతున్న విషయం విధితమే. ఈ క్రమంలో ఆదివారం స్థానిక యూత్ హాస్టల్ నందు తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ దివాకర్ రెడ్డి,ట్రెజరర్ ఏ.రాజు, ఆపరేషన్ అధ్యక్షుడు గుణ ఆధ్వర్యంలో కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులు సంస్థలో అహర్నిశలు సేవలందిస్తున్నారన్నారు. హుద్ హుద్, తితిలితుఫాన్, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం అత్యల్ప వేతనాలతో ప్రజలకు అలాగే విద్యుత్ సంస్థకు అండగా నిలవడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ పై స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణలో పదేళ్ల క్రితమే అప్పటి సీఎం కేసీఆర్ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి, నేరుగా జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేశారని, అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్మికుల డిమాండ్లను ప్రస్తావిస్తూ విద్యుత్ సంస్థలో మూడో పార్టీ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేస్తూ తక్షణం రెగ్యులరైజేషన్ అమలు చేయాలన్నారు. సామాజిక భద్రత, సంక్షేమం, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ మెడికల్ సౌకర్యాలు,రిస్క్ భత్యం,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి కనీస సంక్షేమ హక్కులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రాణాలకు ముప్పు ఉన్న విద్యుత్ రంగంలో పనిచేసే కార్మికుల భద్రత కోసం ప్రత్యేక పాలసీ అమలు చేయాలని తీర్మానం చేశామన్నారు. కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా నాయకత్వ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో నూతన అధ్యక్షుడిగా వెంకటరత్నం, డివిజన్ ప్రధాన కార్యదర్శిగా చంద్ర, అదనంగా పదిమంది కమిటీ సభ్యులు ఎన్నుకోబడి బాధ్యతలు స్వీకరించారు.



## కాస్మోస్ 25లో ఎమరాల్డ్స్ విద్యార్థులు విజయకేతనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కోయంబత్తూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంట్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాస్మోస్ 2025 ఈవెంట్లో ఎమరాల్డ్స్ డిగ్రీకళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభతో తమ సత్తా చాటారని కళాశాల డైరెక్టర్లు గిరిధర్ విశ్వనాథులు తెలిపారు.




ఈ పోటీలలో బిజినెస్ ప్లాన్ జస్వంత్, శ్రీజ ప్రథమ స్థానం, దీపిక చౌదరి, ఆశిష్ తృతీయ స్థానం, బిజినెస్ క్విజ్‌లో జస్వంత్ గౌరీ, పవన్ కుమార్ ప్రథమ స్థానం, యశ్వంత్ సాయి కౌశిక్ తృతీయ స్థానం, పవర్ పాయింట్ లో వైష్ణవి చందన తృతీయస్థానం సాధించారని ఉపసంచాలకులు మునిరత్నం తెలియజేశారు. డైరెక్టర్లు మాట్లాడుతూ ఎమరాల్డ్స్ సంస్థ నాణ్యత విద్య ప్రమాణాలుకు నిలయమని, ఇందుకు నిదర్శనం ఈ ఫలితాలనేని తెలియజేస్తూ విజేతలను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ జాషువా భాను కిరణ్, కోఆర్డినేటర్ గురవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కథ చిత్రమే సుందరకాండ : నారా రోహిత్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో రూపొందించిన సుందరకాండ కుటుంబకథ చిత్రం అని సినీ నటుడు నారా రోహిత్ తెలిపారు.



ఆదివారం సినిమా ప్రమోషన్‌లో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఆయన ప్రైవేట్ హోటల్లో నిర్మాత సంతోష్ చిన్నపోల్ల, హీరోయిన్ విర్టితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 వినాయక చవితి రోజున ఈ సినిమా విడుదల కానున్నట్లు తెలిజేశారు.ఈ చిత్రాన్ని కుటుంబ సభ్యులు వెళ్లి వీక్షించాలని సూచించారు. రొమాంటిక్ కథ చిత్రంతో లవర్ బాయ్‌గా నటించాలని తెలిపారు. సినిమాలోని పాటలు తెలుగు ప్రేక్షకులకు ఇప్పటికే అలరించిందని సినిమాలో రీ ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ శ్రీదేవి నటన అందరికి నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## కుల మతాలకతీతంగా గణేశ మహోత్సవాలు నిర్వహించాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆదివారం వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో హిందూ, ముస్లింలతో పీస్ కమిటీ సమావేశంను సీఐ సుబ్బారాయుడు నిర్వహించారు.



ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండగ ను అందరూ ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పండుగలో ఎలాంటి గొడవలు తలెత్తినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, గొడవలకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.కుల మతాలకతీతంగా గణేశా మహోత్సవాలు నిర్వహించాలని పీస్ కమిటీలో పెద్దలు నిర్ణయించారు. అలాగే పట్టణ కూడలిలో గణేష్ మండపాలు, ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి జాప్యము కలగకుండా మండపాల కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, విగ్రహాల మండపాలు ఏర్పాటుకు స్టేషన్ నందు నమోదు చేసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో కలసి తీసుకున్న నిర్ణయాలను పాటిస్తూ వినాయక చవితి మహోత్సవాన్ని నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమణ, ట్రైనీ ఎస్సై చందన ప్రియ పట్టణంలోని ప్రముఖులు, హిందూ ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

## ముని వెంకటప్ప సేవలు చిరస్మరణీయం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ముని వెంకటప్ప సేవలు చిరస్మరణీయమని చిత్తూరు మాజీ ఎంపీ ఎం.రెడ్డప్ప అన్నారు.



మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ దివంగత ముని వెంకటప్ప 11వ వర్ధంతిని పురస్కరించుకుని లదిగం గ్రామంలోని చర్చిలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులమత బేధాలు లేకుండా మునివెంకటప్ప అందరికీ సేవలు అందించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించాలని గుర్తు చేశారు. అనంతరం ముని వెంకటప్ప సేవలను అందరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్షియల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హేమ, ముని వెంకటప్ప విశ్రాంత ఐఎఫ్ఎస్సి అధికారిని గౌతమి ,చౌడేపల్లి అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డప్ప, మునుస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ... ఒకరు మృతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71వ జాతీయ రహదారి చిల్లకూరు వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసులు కథనం మేరకు మండలంలోని వడ్డిపాలెం గ్రామానికి చెందిన చమర్తి కృష్ణయ్య నాయుడుపేట నుండి తిరిగి స్వగ్రామానికి బైక్ పై తిరిగి



వెళ్తుండంగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో చమర్తి కృష్ణయ్య (39) అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు తీవ్ర గాయాలు పాలయ్యారు. మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం, గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతునికి ముగ్గురు పిల్లలు కలరు.

## అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి, ఇదే విజయ సాధనకు మార్గాలు

### శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్నా సేవ కార్యక్రమంలో భాగంగా నేడు 165 నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకప్రతిభవంతులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. హెల్పింగ్ సంస్థ మీద శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు గాయకుడు రచయిత గాంధీ రచించిన.' మీ చేయి అందిస్తే చాలు ఏదైనా సాధిస్తాం హ్యాట్సాఫ్ హెల్పింగ్ హాండ్స్ అనే పాటను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. హెల్పింగ్‌హ్యాండ్స్‌సంస్థ అధినేత మునీర్ భాషకు అభినందనలు తెలియజేస్తూ , హెల్పింగ్ హాండ్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని తనవంతు



సేవా అందిస్తానని హెల్పింగ్ సంస్థ అధినేత మునీర్ భాషను కోరారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ వచ్చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గరికపాటి రమేష్, రాజేశ్వరరావు, బాబా ఫరీద్, హరి, కంట ఉదయ్, యువతరం సేవా సమితి యువకిషోర్ పాల్గొన్నారు.

## అక్క చెల్లెళ్లను వరించిన ఉద్యోగాలు

### ఒకే ఇంట్లో నలుగురు ఆడ బిడ్డలకు ప్రభుత్వ ఉద్యోగాలు

### ఆడ బిడ్డలకు ఆ నలుగురు ఆదర్శం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వేపమాకులపల్లికి చెందిన లేట్ మునివెంకటప్ప, గౌరమ్మ దంపతులకు నలుగురు సంతా



నం. వారిలో పెద్దకుమార్తె వీణాకుమారి (2014లో ఉమెన్ పోలీస్), వాణి (2016లో ఎస్‌జిటి టీచర్), వనజాక్షి (2025 ఉమెన్ పోలీస్), శిరీష (2025లో ఎస్‌జి టీచర్)లను ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయి. వీరి కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తే తండ్రి పదేళ్లకు ముందే చనిపోయాడు, తల్లి దినసరి కూలిగా పనిచేస్తూ పిల్లలను పెంచి, పెద్ద చేసి ఉన్నత చదవులు చదివించింది. ఒక తల్లిగా వారిని పోషించడమే అసాధ్యం, ఒకెత్తు అయితే ఆ తల్లి పేరును, వంశ గౌరవాన్ని నిలిపిన నలుగురు కుమార్తెలు (దేవతలు) నిజంగా సరస్వతులే. ఆర్థిక వనరులు లేక కుటుంబ ఇబ్బందులతో ఇలాంటి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే సాధ్యంకాని రీతిలో వీరు మనకు మన పిల్లలకు భావి భారత పౌరులకు స్ఫూర్తి దాయకం. వెయ్యి ఏనుగుల బలం, వారి ధృఢ సంకల్పం, ఆత్మ విశ్వాసం చూస్తే మనం నమ్మలేని నిజాలుగా ఉన్నాయి, ఒకే కుటుంబంలో ఇద్దరు పోలీస్, మరో ఇద్దరు ఉపాధ్యాయినిలు కావడమే గొప్ప. ఆ విధంగా పెంచి పోషించిన ఆ మాతృమూర్తికి ప్రజలు శతకోటి వందనాలు తెలుపుతున్నారు అలాగే ఇంతటి అత్యున్నత స్థాయికి చేరుకున్న ముగ్గురు అక్క చెల్లెళ్లను అభినందిస్తున్నారు.

## రాష్ట్ర పోటీలలో క్రీడాకారులు పథకాలు సాధించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా నుంచి యోగాసనాలు టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులందరూ పథకాలు సాధించి తిరిగి రావాలని లిటిల్ స్టార్ స్కూల్స్ కరస్పాండెంట్ బి.రాజేష్ రాయల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా యోగాసనాలు గవర్నమెంట్ ఎంపిక పోటీలు ఆదివారం చెన్నారెడ్డి కాలనీలోని లిటిల్ స్టార్ స్కూల్లో నిర్వహించారు. ఈ సెలక్షన్స్ కు మదనపల్లి, పీలేరు, చిత్తూరు, కుప్పం, శ్రీకాళహస్తి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. రాజేష్ రాయల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సెలక్షన్లో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో ఆరు ఏడు తేదీలలో తూర్పుగోదావరి జిల్లా ద్వారకా తిరుమలలో నిర్వహించే 50వ రాష్ట్ర క్రీడల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఇందులో అనంతపురం జిల్లా నుంచి టెక్నికల్ మనోహర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ కె రమణ, మాధవి జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్ రెడ్డి కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీధర్, అపర్ణ దేవి, ఆదర్శ, సతీష్, అనిత పాల్గొన్నారు.




## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 12వ పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేయాలి

**యాదమరి, మేజర్‌న్యూస్:** పిఆర్‌సిని అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డిఎలు, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదివారం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వర రావు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన ఆదివారం యాదమరిలో జరిగిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వం అనీ,మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని,పీఆర్సీని వెంటనే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి సంవత్సరం గడిచినా ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఉపాధ్యాయు



లను బోధనేతర పనులకు ఉపయోగించుకోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్‌లతో, వివిధ రకాల శిక్షణలు, ఫార్మేటివ్ అసెస్మెంట్ పుస్తకాలను ఉపాధ్యాయులే పూరించాలనడం ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయ బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడి వాళ్లు అక్కడే ఆగిపోవడంతో ఉపాధ్యాయుల్లో నిరాశ,ఆందోళన నెలకొందన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్సులు జీవి రమణ, ఎస్ఎస్.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి. సుధాకర్ రెడ్డి, జిల్లా సహధ్యక్షులు ఎస్. రెహానా బేగం, కోశాధికారి కె. ప్రసన్న కుమార్, నాయకులు పంటపల్లి సురేష్, ఎస్‌పి బాషా, పిఆర్ మునిరత్నం, సదాశివరెడ్డి, సీపీ ప్రకాష్,దక్షిణమూర్తి, డి. ఏకాంబరం, సరిత, ఈశ్వర్ మహేంద్ర, పార్థసారథి, గణేష్ కుమార్, ఎంవి రమణ, పీసీ బాబు, శశికుమార్, మోహన్, ఎంసి నిర్మల, వంశీ కృష్ణా, వెంకటేష్, రవీంద్ర బాబు, ఎస్‌వి రమణయ్య, కె.మోహన్ రెడ్డి, సునందన రెడ్డి, ఎంఎస్.శేఖర్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు పార్థసారథి, డి.సర్దార్, నాయకులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలను ఐటీ వింగ్ సమర్థవంతంగా తిప్పికొట్టాలి

### ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ వింగ్ ఢిల్లీలో నిర్వహించిన "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఢిల్లీ వేదికగా జరిగే అబద్ధపు ప్రచారాలను ఢిల్లీ ఐటీవింగ్ సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఐటీకి సృష్టికర్తలం తామే అని కొందరు ప్రచారం చేసుకొంటున్నారని, కాని వాస్తవానికి ఐటీలో లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం పాలన వదిలి ప్రచారంపై దృష్టి పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు, వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపు హామీల వలన ప్రజలు తాత్కాలికంగా పొరపడ్డారని, కూటమి మోసపూరిత పరిపాలన చూశాక ప్రజలు వాస్తవాన్ని గ్రహించారని గురుమూర్తి పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ఐటీ వింగ్ సభ్యులతో ఎంపీ ముచ్చటించారు. పార్టీ బలపరిచే క్రమంలో ఐటీ వింగ్ చేస్తున్న కృషిని ఎంపీ అభినందించారు.






# మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఆదివారం ఘన స్వాగతం పలికారు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు తిరుపతిలోని తాజ్ హోటల్‌లో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తిరుపతి శ్రీనివాస్, తిరుపతి రూరల్ శైలజ, పుత్తూరు అమరనాథ్ రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, చిత్తూరు సురేష్, తిరుపతి రాజా నాయక్, ప్రభాకర్, అజిత్ పాల్గొన్నారు. తిరుపతి జిల్లాలో జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనుల పురోగతి గురించి ఆర్అండ్‌బి శాఖ అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు.

# అరుణమ్మ దశమక్రియలకు కేంద్ర మంత్రులు హాజరు





### భాను ప్రకాష్ రెడ్డిని ఓదార్చిన పలువురు ప్రముఖులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** టీటీడీ బోర్డు సభ్యులు, బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి తల్లి గుడిపల్లి అరుణమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె దశమక్రియలు ఆదివారం వారి నివాసం వద్ద నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ హాజరై అరుణమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. భానుప్రకాష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ఓదార్పు నిచ్చారు. అలాగే మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిటిడి మాజీ చైర్మన్లు కరుణా కర్ రెడ్డి, కనుమూరి బాపిరాజు, డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, నరసింహ యాదవ్, ఆర్‌సి.మునికృష్ణ, డాక్టర్ దగ్గు మాటి శ్రీహరిరావు డాక్టర్ యుగంధర్, పులిగోరు మురళీ కృష్ణ రెడ్డి, భూమన్, పలువురు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, బిజెపి నేతలు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు, ప్రముఖులు పాల్గొని అరుణమ్మ చిత్రపటానికి పుష్పాంజలి గట్టించారు. కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రవేటు పరం చేస్తారన్న మీడియా ప్రశ్నకు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ స్పందించిన ఆయన విశాఖ అభివృద్ధికి 11,500 కోట్లు నిధులు ఇచ్చామని, ప్రైవేటు పదం చేస్తారన్న ఊహాగానాలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదని తోసిపుచ్చారు.





# మట్టి వినాయకుడిని పూజిద్దాం

### డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకునేందుకు మట్టిగణపతినే పూజిద్దామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం రెడ్ ఎఫ్ఎం ఆధ్వర్యంలో మట్టిగణపతి విగ్రహాల తయారీ పోటీలను చిన్నారులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రాష్ట్ర కలల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్నారులు స్నేహపూర్వకంగా వారి ప్రతిభతో మట్టి వినాయకుని విగ్రహాలను తయారు చేయడం ఎంత అభినందనీయమన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన అభ్యర్థి విజయ్



**సత్యవేడు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ మెరిట్ జాబితాలో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం నీలి తొట్టి కండిగ గ్రామానికి చెందిన అభ్యర్థి ఎస్ విజయ్ స్కూల్ అసిస్టెంట్( తెలుగు)లో జిల్లాలోని మొదటి ర్యాంకు సాధించారు. 87.01907 మార్కులతో అభ్యర్థి విజయ్ మొదటి స్థానంలో నిలిచారు. నీలితొట్టికండ్రిగ గ్రామానికి చెందిన ఎస్ మునికృష్ణ,కుమారి దంపతుల కుమారుడు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షలు రాయడం జరిగింది. ఈ నేపథ్యంలో స్కూల్ అసిస్టెంట్ కి సంబంధించి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంతోపాటు టీజీటీలోనూ జోనల్ స్థాయిలో 80.70 మార్కులతో నాలుగవ ర్యాంకు సాధించారు. ఈ క్రమంలో స్కూల్ అసిస్టెంట్( తెలుగు)లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విజయ్ ను పలువురు బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## రాచకండ్రిగ వద్ద పోలీసుల వాహన తనిఖీలు

**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ పరిధి రాచకండ్రిగ వద్ద ఆదివారం ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి తమ బృందంతో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వాహన దారులకు, లైసెన్సు లేని వాహన దారులకు అపారాధ రుసుము విధిస్తూ,ప్రతి వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు లైసెన్స్ ను తీసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదలను దృష్టిలో పెట్టుకొని వాహనాలను సరిఅయిన మార్గంలో వాహనాలు నడుపుతూ క్షేమంగా తమ తమ గమ్యానికి సురక్షితముగా చేరుకోవాలని ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి ప్రయాణికులకు సూచించారు.

## పురవీధుల్లో ఊరేగిన కానగలమ్మబీ



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బోడి బాపనగుంట సమీపంలో వెలసిన కానగల అమ్మ ఆలయంలో తిరునాళ్లు పురస్కరించుకొని. ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. యూత్ ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హరికథా కాలక్షేపని నిర్వహించారు. రాత్రి కానగలమ్మ అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు ఆలయం చుట్టూ విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీధి పడమట వీధి యాదవ కులస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయునికి సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలో జరిపిన మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల పోటీ పరీక్షలో ప్రతిరోజు గ్రంథాలయానికి విచ్చేసి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకొని జీవశాస్త్రం ఉపాధ్యాయుడుగా జిల్లాలో 19వ ర్యాంకును సాధించిన రంగనాథ యాదవ్ ను గ్రంథాలయ అధికారి హేమ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ... గ్రంథాలయానికి రావటం వల్ల అనేకరకాల పోటీ పరీక్షల సంబంధించినటువంటి పుస్తకాలను చదివి ఈ పోటీ పరీక్షకు సంసిద్ధమయ్యాను. కావున ప్రతి ఒక్క విద్యార్థి నిరుద్యోగ యువత గ్రంథాలయం ఉపయోగించుకుంటే విజయం మనదే అని తెలిపాడు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య,తులసి నాదం నాయుడు, విజయ్ కుమార్, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి,యుగంధర్, ఉమాపతి నాయుడు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



# పలమనేరులో మరో గ్రంథాలయ ఉద్యమం

### అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 7వ తేదీ పుస్తకంతో నడక కార్యక్రమం



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరులో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని (సెప్టెంబర్ 8వ తేదీ) పురస్కరించుకుని పుస్తక పఠనంపై విస్తృత ప్రచారం కలిగించడానికి గాను సెప్టెంబర్ 7 వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు పుస్తకంతో నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలమనేరు రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మిఠాయి యుగంధర్ బాబు, గ్రంథాలయ అధికారి హేమ కుమార్, తెలుగు సాహిత్య సంస్కృతి సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు డాక్టర్ వి.ఆర్.రాసాని ముఖ్య అతిథిగా పాల్గొంటారని, వారి చేతుల మీదుగా పిల్లలకు తెలుగు భాషా సంస్కృతి, బాల సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు అందచేస్తారని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను, ప్రయోజనాలను గురించి అవగాహన కలుగ చేసేందుకు పుస్తకాలను చేతబట్టుకొని పుస్తకంతో నడక కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సమాజాన్ని మార్చేది, మనుషుల్ని మంచిగా మలచేది ప్రశాంతతని ఉత్తేజాన్ని ఎరుకని కలిగించేది పుస్తకమే కాబట్టి పాఠకులు రచయితలు పాల్గొని పుస్తకంతో నడక కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. గ్రంథాలయంలో ఈ మేరకు ఆదివారం ఉదయం జరిగిన సమావేశంలో గ్రంథాలయ అధికారి హేమ కుమార్,పండిత పరిషత్ ఉపాధ్యాయులు హైదర్, గ్రామ సేవా సమితి, శివాడి ధనుంజయులు, శ్రీపురం నాగమణి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున శ్రీపురం సీతారామయ్య,పలమనేరు ప్రకృతి నిర్వాహకులు డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, రచయితలు దోర్నాధుల సిద్ధార్థ చంద్రశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు. కుప్పం రెడ్డమ్మ పురస్కారం గ్రహీత లక్ష్మీ శ్రీనివాస్ కవితా సంపుటి "ఎప్పుడొస్తుందో",ఏడుగురు కథా రచయితల కథా సంకలనం "సప్తస్వాలు" పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రంథాలయంలో నిర్వహించారు.

## పిల్లలకు నాణ్యమైన భోజనాలు వడ్డించాలి

### - తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల బృందమ్మ






**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వసతి గృహాలలో పిల్లలను మన బిడ్డలు లాగే చూసుకోవాలి అని తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల బృందమ్మ తెలిపారు. సంబంధిత హాస్టల్ వార్డెన్లు హాస్టల్లో ఉన్న పిల్లలకు నాణ్యమైన భోజనాలు వడ్డించాలని తెలిపారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హెచ్చరించారు. ఆదివారం రేణుగుంట బీసీ వసతి గృహంతో పాటు విమానాశ్రయంలో ఉన్న గురుకుల పాఠశాలలో కూడా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించిన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకుండా పరిపూర్ణమైన ఆరోగ్యకర ఉత్పత్తులను అందిస్తున్నాయని, అయితే నిర్వాహకులు నాణ్యతతో కూడిన వంట వండియడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. మరొకమారు తాను ఇక్కడికి ఏదో ఒక రోజు తనిఖీకి వస్తానని అప్పుడు కూడా ఆహారం ఇలానే ఉంటే తీవ్రమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. పిల్లలకు మంచి ఆహారం అందించడంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు బాబు, రవి, కన్నన్ రెడ్డి, దినేష్, మేరీ, జయ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న తెలుగు భాషోత్సవాలు

**పలమనేరు మేజర్ న్యూస్** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ముందస్తుగా కళామందిరంలో తెలుగుభాషోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 242 మంది పిల్లలు వ్యాసాలు రాసి పంపారని వారిలో నూరు మందికి బహుమతులు అందిస్తామన్నారు. 100కు పైగా పద్యాలు చెప్పగలిగే పిల్లలు 50 మంది పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికీ కూడా బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు తెలుగు భాషాభిమానులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## పిల్లలకు పోషకాహారం పంపిణీ



**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం లవ్ ఇన్ యాక్షన్ ట్రస్ట్, డేవిడ్ లాయిస్ రీస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలు నుండి ఏర్పేడు ప్రాంతంలో ఉషారీస్, ఎంరీస్ రీస్ ప్రత్యేక పోషకాహారం అవసరమైన పిల్లలకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశ పరచి వారి సంరక్షణ అందించేవారు. అందరికీ సహాయం నిర్వ్రారామంగా సేవలను అందించుచున్నారు. వారి సహాయానికి వారి తల్లి దండ్రులు, సంరక్చకులు ధన్యవాదమ్ము తెలియజేశారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి వారికి మానసికొల్లాసం కలిగించే ఆటపాటలు,, ఆరోగ్యాలవాట్లు, క్రమశిక్షణతో చదువుకోవడం, క్రమం తప్పకుండా మందుల వాడకం, మనోధైర్యం కలిగించి, జీవితం పైన ఆశలుకలిగించు, ఆశజానాకమైన ముందుచూపుతో బ్రతికేటట్లు చేస్తూ,నైతిక విలువలను పెంపొందించే కదలతో పాటు వారికి సరిపడా పోసకాహారాలను అందిస్తున్నారు. కందిపప్పు, ఉద్దిపప్పు, పచ్చిశెనగ పప్పు, వేరుచేనగలు, పప్పుచేనగలు, వేరుచేనగ చిక్కీలు, రవ్వ, చక్కర, బెల్లం, వంట నూనె, గగోధుమపిండి, పచ్చబఠాణి, తెల్లగుగ్గిళ్ళు ఎర్రగుగిళ్లు, పెసలపప్పు, ప్రతీ వస్తువు 1 కేజీ, సబ్బులు, అరటిపండ్లు, సోయచంకు, గుడ్లు, ప్రతి జన్మదినముకి నూతనవస్త్రాలు, ఇవేకాకుండా ప్రతీ మాసం కూడా వారికి వారి క్యారెగివర్ కి మందులు తెచ్చుకొనే ప్రయాణాఖర్చులు, మీటింగ్ బస్సు ఛార్జిలు, మీటింగ్ రోజున పోసాకవిలువలతో కూడిన మధ్యాహ్నం భోజనం అందరూ కలచి తినడం జరుగుతుంది. పిల్లలు ఆరోగ్యం, చదువు, ఎదుగుదల విషయంలో ఈ సంస్థ సిబ్బంది, యాజమాన్యం ఎన్నో మేలుకవలు తీసుకొని పిల్లల భవిష్యత్తు మధ్యలో ఆగకుండా వీరు సమాజంలో అందరితో సమానంగా ఎదగాలని ఆశతో సహాయం అందిస్తున్నది. ఇలాంటి పిల్లలకు లవ్ ఇన్ యాక్షన్ ట్రస్టు ద్వారా, ఏర్పేడు, పలమనేరు తిరువల్లూరు మూడు ప్రాంతాలలో,, నాలుగు జిల్లాల పరిధిలో దాదాపు, 160 మంది ప్రత్యేకమైన పిల్లలు ప్రస్తుతం సహాయం పొందుకుంటున్నారు, వందల కుటుంబాలు చిన్న చిన్న స్వయం సహాయం క్రింద సహాయం పొంది ఆనందంగా జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతీ నెల కూడా చూడడానికి ఔట్రీచ్ వర్కర్స్ వారి గృహదర్శన చేస్తుంటారు. ప్రాజెక్ట్ కోర్డినేటర్ల పర్యవేకచనతో వారికి సహాయం సేవలు అందించబడుతున్నాయి. లోకల్ గా దాతలు కూడా అపుడప్పుడు వచ్చి ఈ సమావేశాలలో కలసుకొని వారికీ తోసిన సహాయం అందిస్తున్నారు. ఐఐటీ తిరుపతి విద్యార్థులు కూడా వారితో కలసి ఆటలాదించడం, జన్మదినోత్సవం జరపడం, కథలు, డాన్సులు, కల్పిస్తుంటారు. రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి వారు ఈ మీటింగ్ లో కలుసుకొని, పిల్లలకు సబ్బులు, మల్టీవిటమిన్లు టవల్స్ అందించడం జరిగింది. చాలా మంది వక్తలు వీరిని అసజానాకంగా జీవించే విధంగా ప్రసంగించారు.

# చిత్తూరు సిపిఐలో పలువురు చేరిక



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** సీనియర్ కమ్యూనిస్టు నాయకులు సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలు సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీలో ఆదివారం రాష్ట్ర కార్యదర్శి బి బంగారావు సమక్షంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు లోని రవి వొకేషనల్ జూనియర్ కాలేజీలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యదర్శి బంగారావు గారు జెండా ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు. కామ్రేడ్ సురేంద్ర, రమణారావు, సుగుణ, సదాశివం, షాహీనాలతో పాటు మరికొంత మందిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యంపై గొడ్డలి వేటు: రాష్ట్ర కార్యదర్శి బంగారావు.ఆతరువాత జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బంగారావు గారు మాట్లాడుతూ ఆగస్టు 19వ తేదీ అర్ధరాత్రి కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిశ్శబ్దంగా ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సమాఖ్య వ్యవస్థ పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపైనా గొడ్డలి వేటు అని తెలిపారు. ఇప్పటికే బిజెపి తనకు వ్యతిరేకంగా ఉన్న పార్టీ లను దారిలోకి తెచ్చుకునేందుకు సిబిఐ, ఈడి, ఐటి డిపార్టుమెంటు లను అనైతికంగా ప్రయోగిస్తుందని సుప్రీం కోర్టు పలుమార్లు వ్యాఖ్యానించింది. ఈ బిల్లు ద్వారా అటువంటి దాడులను చట్టబద్ధం చేసి ప్రతిపక్ష పార్టీలను నాయకులను వేధించి లోబరచుకునేందుకు మాత్రమే ఈ బిల్లు ఉపయోగపడుతుందనీ అన్నారు. ఇప్పటికే బిజెపి అరాచకాలను బహిర్గతం చేస్తున్న దివైర్ పత్రిక చెందిన ప్రముఖ జర్నలిస్టులు కరణ్ థాపర్, సిద్ధార్థ వరదరాజన్ లాంటి వారిపై రాజద్రోహం కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తుందని అన్నారు. కాబట్టి ఇవి ప్రతి పౌరుడు ఖండించాల్సిన చర్యలు అని పేర్కొన్నారు.చిత్తూరు జిల్లా లిబరేషన్ పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ సురేంద్రనాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం టిడిపి, జనసేనలు కానీ ప్రతిపక్ష వైసిపి కానీ బిజెపి అఘాయిత్యాలు ప్రశ్నించలేని బలహీనతలో ఉన్నాయనీ, ప్రజా పోరాటాలతో నిజమైన ప్రతిపక్షంగా ప్రజలను నిలబెట్టేందుకు చిత్తూరు జిల్లాలో సిపిఐ యంయల్ లిబరేషన్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ కడప జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్, జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య, కడప జిల్లా ఐసా నాయకులు అనిల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి
## చిత్తూరు పర్యటన రద్దు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామీజీ చిత్తూరు జిల్లాలో హిందూ దేవాలయాల యువ చైతన్య మహాయాత్ర చేపట్టదలిచారు ఇందులో భాగంగా బుధవారం విజయవాడ నుండి చిత్తూరు కి కారులో వస్తుండగా శ్రీకాళహస్తి వద్ద కారు ప్రమాదానికి గురైందని దీంతో స్వామీజీకి స్వల్ప గాయాలు కావడంతో ప్రస్తుతం చిత్తూరు బాబు నర్సింగ్ హోమ్ లో స్వామీజీకి వైద్య పరీక్షలు చేసుకుంటున్నారు. స్వామీజీని పలువురు నగర ప్రముఖులు పరామర్శించారు. ఈ సందర్భంగా స్వామీజీ మీడియాతో మాట్లాడుతూ అనారోగ్య కారణంగా ఈనెల 27వ తేదీ నుండి 31 వరకు తలపెట్టిన పెనుమూరు , గంగాధర్ నెల్లూరు ,చిత్తూరు నగర పర్యటనలను వాయిదా వేసుకోవడం జరిగిందని, ఆరోగ్యం మెరుగుపడిన తరువాత హిందూ జన జాగరణ యాత్రను కొనసాగిస్తానని స్వామీజీ తెలియజేశారు. ఆదివారం స్వామీజీని స్వామీజీని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు శోభారాణి , అడ్వకేట్ జయకుమార్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ పెద్దలు పరామర్శించారు.



### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
### సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి ఘన స్వాగతం

**నాయుడుపేట,మేజర్ న్యూస్** నాయుడుపేటలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నియమితులైన సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి నాయుడుపేటకు విచ్చేసిన సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి బిజెపి పట్టణ అధ్యక్షులు పాపారెడ్డి రాజశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. బిజెపి జెండాలు, బ్యానర్లతో పట్టణమంతా కళకళలాడింది. ఈ సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామ దేవత పోలేరమ్మకు పూజలు నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. ర్యాలీలో వందలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. సన్నారెడ్డి దయాకర్ రెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. బిజెపి జెండాలు, నినాదాలతో ర్యాలీ అట్టహాసంగా సాగింది. పార్టీ శ్రేణులను ఉద్దేశించి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఓజిలి బిజెపి మండల అధ్యక్షులు బి. పవన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు వరప్రసాద్, కురుగొండ సొసైటీ డైరెక్టర్ రవీంద్ర రాజు, శేషయ్య, చిలమాను చేను సర్పంచ్ సాయిరాం, ఉపాధ్యక్షులు జగదీశ్, గోపాల్, గురుమస్థాన్, గోవర్ధన్, అనిల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబరు 2న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 2న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టనున్నారు. ఈ కారణంగా కళ్యాణోత్సవం, ఊంజల్ సేవను రద్దు చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుండి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగనున్నాయి. సెప్టెంబరు 4న సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు.సెప్టెంబరు 5న పవిత్ర ప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, 7న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు.

## ప్రధాన కూడలిలో మొబైల్ గొడుగులు ప్రారంభం



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎండాకాలంలో వర్షాకాలంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ ఆచారి నేతృత్వంలో మొబైల్ గొడుగులను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఆదివారం మొబైల్ గొడుగులను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులకు మెరుగైన వాతావరణ కల్పం చేందుకు సుమారు 20 ట్రాఫిక్ మొబైల్ గొడుగులను ఏర్పాటు చేశామని ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ ఆచారి తెలిపారు. మొదటి దశలో తన పల్లి ఆర్ సి పురం జంక్షన్ వార్డ్ క్రాస్ మ్యాంగో మార్కెట్ గరుడ సర్కిల్ తదితర ప్రాంతాలలో ఈ మొబైల్ గొడుగులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండ వాన వాతావరణం నుండి ట్రాఫిక్ పోలీసులు రక్షణ పొందడమే కాకుండా ప్రజల రాకపోకలు సులభంగా జరిగేలా ట్రాఫిక్ ను నియంత్రించడంలో కీలకపాత్ర పోషిస్తారని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ లేని సమయాల్లో పోలీస్ సిబ్బంది అటు ఇటు వెళ్లకుండా మొబైల్ గొడుగులలో కూర్చోవడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. మొబైల్ గొడుగులలో త్వరలో పబ్లిక్ అనౌన్సుమెంట్ సిస్టన్ని కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సంజీవ్ కుమార్, భాస్కర్ నాయక్, సుబ్బ రామిరెడ్డి ఎస్ఐలు బాలాజీ, విజయలక్ష్మి, వెంకటేష్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## మలబార్లో సరికొత్త రత్నాభరణాల ప్రదర్శన ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** బాలాజీ కాలనీలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో నూతనంగా మహిళల ప్రత్యేకతను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన 'సరికొత్త రత్నాభరణాల సేవకరణ 'వ్యాస' ప్రదర్శనను ఆదివారం కస్టమర్లచే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం హెడ్ రజేష్ మాట్లాడుతూ మహిళల వ్యక్తిత్వం, అంతర్గత బలం, స్వీయవ్యక్తీకరణకు ప్రతీగా నిలిచే ఈ ప్రదర్శన సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఇందులో 18 నుంచి 22 క్యారట్ల బంగారంలో వజ్రాల మెరుపుతో, వర్ణరంజిత రత్నాలతో రూపొందించిన 'వ్యాస' ట్రెండీ, బోల్డ్, తేలికగా ధరించగలిగే డిజైన్లు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని తెలిపారు. జెమ్స్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్లో భాగంగా 'వ్యాస' తో పాటు అన్కట్ వజ్రాలు, విలువైన రత్నాలతో చేసిన సంప్రదాయ ఆభరణాలను కూడా ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కస్టమర్లకు అన్ని రకాల రత్నాభరణాలు, అన్కట్ వజ్రాలపై మేకింగ్ చార్జీలలో 25 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు ఆఫర్ కల్పించామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అజాతశత్రువు గువ్వల రామకృష్ణారెడ్డి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చౌడేపల్లి మండలం మాజీ జడ్పిటిసి దివంగత గువ్వల రామ కృష్ణారెడ్డి అజాతశత్రువుగా చరిత్రకు ఎక్కారని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఆదివారం గువ్వల రామకృష్ణారెడ్డి ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని గడ్డంవారిపల్లి పంచాయతీ తెల్ల నీళ్లపల్లిలో ఆయన నివాసం నందు తెలుగుదేశం పార్టీ మండల



అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రామకృష్ణారెడ్డి ఘాట్ వద్ద పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం ఇంటి వద్ద అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దివంగత గువ్వల రామకృష్ణారెడ్డి మనసున్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ మండలంలో వికసించడానికి కృషి చేశారని నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ నాయకులను కార్యకర్తలను ఆదుకునే దిశగా అనేక చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. అనంతరం దివంగత రామకృష్ణారెడ్డి ఘాట్ వద్ద నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, ఆవుల రామచంద్రయ్య, శ్రీధర్ రాజు (గిరి), అర్జున్ రాయల్, అనూస్ రాయల్ , మని సింగ్ , కుమార్ రెడ్డి ,పంజాని పల్లి బాబు ,చారాల విజయభాస్కర్ రెడ్డి, గడ్డం వారి పల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, ముని వెంకటప్ప ,ఆవుల పవన్ కుమార్, బోయకొండ సుబ్బు ,సోము ,రెడ్డి ,గిరి నాయుడు, సోషియల్ మీడియా కళ్యాణ్ ,జంగాలపల్లి ముని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థులు పొట్టి తత్వాన్ని, సృజనాత్మకతను



పెంపొందించుకోవాలని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి తెలిపారు. నగరంలోని నాయుడు బిల్డింగ్స్ నందు గల విజయం డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీఅకాడమీ, నాంది ఫౌండేషన్ మహేంద్ర ప్రైడ్ క్లాస్ వారు సంయుక్తంగాఆరు రోజులపాటు అనగా ఈనెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రూమౌఖిక నైపుణ్యం, భావ వ్యక్తీకరణ, సాఫ్ట్ స్కిల్స్ ప్రదర్శన నైపుణ్యం, ఉద్యోగ నిర్వహణ నైపున్యం మొదలగు అంశాల పై శిక్షణ తరగతులు నిర్వహించ దలచారని విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు . విద్యార్థులకు పోటీ తత్వాన్ని, ఉద్యోగ నిర్వహణలో మెలకువలు ఇతర అంశాలపై నాంది ఫౌండేషన్ ముహేంద్ర (ప్రైడ్ అధ్యాపక సిబ్బంది శరత్ బాబు, మహబూబ్ సుహాని, తపస్వి, విజయ రాఘవ కృష్ణ, తంగా మారియప్పన్, శ్రీ హర్ష తదితరులు ఉన్నారని తెలిపారు.

## కుప్పం నియోజకవర్గానికి చేరుకున్న కృష్ణా జలాలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** హంద్రీనీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువ ద్వారా కృష్ణానది జలాలు ఆదివారం కుప్పం నియోజకవర్గానికి చేరుకున్నాయి. ఆదివారం ఉదయం కుప్పం నియోజక వర్గం రామకుప్పం నుండి ప్రవేశించిన నదీజలాలు శాంతిపురం మండలం మీదుగా కుప్పం పరమ సముద్రం చెరువుకు సాయంత్రం చేరుకున్నాయి. తెలుగుదేశం నాయ



కులు, కార్యకర్తలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో గుండె శెట్టిపల్లి వద్ద హంద్రీనీవా కాలువలో కృష్ణానది జలాలకు జల హారతి పట్టారు. రైతులు ప్రజలు నరి జలాల్లో జలకాలాటలు ఆడి ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. కుప్పం ప్రజానీకం అపర భగీరధుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల నాయకులు విశ్వనాథ్ నాయుడు,ఉదయ్ కుమార్, ఆర్ ఎస్ మని, చంద్ర, విజయరామిరెడ్డి, నాగరాజు, రాజేంద్ర మరియు పలువురు ముఖ్య నాయకులు నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## నవలలు పిల్లల్లో సమాజం పట్ల అవగాహనను పెంపొందిస్తాయి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నవలలు పిల్లల్లో సమాజం పట్ల అవగాహనను పెంపొందిస్తాయని శ్రీవెంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి అన్నారు.



తిరుపతి వేమనవిజ్ఞాన కేంద్రంలో వెదురుకుప్పం యువరచయిత పేట యుగంధర్‌రాసిన బాలసాహిత్యపు నవల జామ అనే నేను నా స్నేహితురాళ్ళు పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా తిరుపతి ఆర్ సి కృష్ణ స్వామి రాజు రాసిన ముని కస్తడి మాణిక్యం అనే నవలను కూడా ఆవిష్కరించారు. తానా మంచి పుస్తకం నిర్వహించిన నవలల పోటీలు ఈ రెండు నవలలు బహుమతులు గెలుచుకోవడం విశేషం అన్నారు. ఓరియంటల్ రీచర్చ్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు పేట యుగంధర్ రాసిన జామ అనే నేను నా స్నేహితురాళ్లు పుస్తకాన్ని సమీక్షించారు.. కార్యక్రమంలో రచయితలు జొన్నవిత్తుల శ్రీరామ్ చంద్ర మూర్తి, ఆకుల మల్లేశ్వరరావు, మేఘనాథ్ రెడ్డి, నాగరాజు, డాక్టర్ లక్ష్మీ ప్రియా పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం నారాయణస్వామిపై రాజకీయ కక్షసాధింపు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి నీతి నిజాయితీతో రాష్ట్ర ప్రజలకు సంక్షేమం కోసం పనిచేసిన నాయకుడిపై నేడు కూటమి ప్రభుత్వం రాజకీయ దుర్బుద్ధితో పక్ష సాధింపులు చర్యలు చేపడుతుందని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ విజయ్‌కుమార్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఒక హోదాలో ఉన్న నాయకులపై కక్ష రాజకీయాలతో వారిపై అక్రమంగా కేసులు బనాయించి, నాయకుల కుటుంబాలలో భయం దూలనాను గురి చేసేందుకు వారిపై కుట్రపని మద్యం కేసుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తూ వారి కుటుంబాల్లో బయలు కలిగే విధంగా వారి నివాసాలలో సోదాలు చేయడం దాడులు చేయడం వంటి నీచరాజకీయాలు ఒక కూటమి ప్రభుత్వంకే చెల్లుతుందని వారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తు ప్రజల పక్షాన నిలబడే నాయకులపై కక్ష రాజకీయాలను చేపడుతున్నారన్నారు. రాష్ట్ర మాజీ



ఉప ముఖ్యమంత్రిగా నారాయణస్వామి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారే కానీ ఎక్కడ ఒక రూపాయి కూడా తీసుకోకుండా అవినీతి చేయకుండా ప్రజలకు సేవలు అందించిన వ్యక్తి నారాయణస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## టీటీడీపై భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో 2021 నవంబర్ 24వ తేదిన స్వామి పాదాల చెంతన అలిపిరిలో వున్న పవిత్రమైన ఆ భూమిలో టూరిజంశాఖ 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్ కు కేటాయించింది. ఎప్పుడైతే సదరు భూమిని టూరిజం శాఖ ఒబెరాయ్ హోటల్‌కు కేటాయించినట్లు తెలిసిందో అప్పటి నుండి హిందూ సంఘాలు, స్వామీజీలు, భక్తులు, పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ 18వ తేది జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో రెషల్యూషన్ నెం: 102 ప్రకారం ఆ పవిత్రమైన భూమి ఒబెరాయ్ హోటల్ కు చెందకుండా టీటీడీకి కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించడం జరిగింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది మార్చి 21వ తేదిన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన సందర్భంగా ఏడు కొండలకు ఆనుకుని ఉన్న పవిత్ర ప్రదేశంలో ఎలాంటి అపవిత్ర కార్యాకలాపాలకు వీలు లేకుండా చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో ఉత్తరం వైపు స్వామి పాదాల చెంత ఆనుకుని ఉన్న భూమిని టీటీడీకి ఇవ్వడానికి అంగీకరిస్తూ సదరు భూమికి బదులుగా రోడ్‌కు అవతల వైపు భూమిని కేటాయించాలని టూరిజం శాఖ కోరడమైనది. దీనిపై 2025 మే 7వ తేదిన జరిగిన బోర్డు సమావేశంలో రెషల్యూషన్ నెం:250 ప్రకారం భూ బదలాయింపునకు అంగీకారం తెలుపుతూ టీటీడీ ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. ఈ క్రమంలో అలిపిరిలోని స్వామి పాదాల చెంత ఉన్న టూరిజం భూమిని టీటీడీకి, అదేవిధంగా రోడ్డుకు దక్షిణం వైపుగా ఉన్న టీటీడీ భూమిని టూరిజం శాఖకు బదలాయించేందుకు 2025 జూలై 22వ తేదిన జరిగిన బోర్డు సమావేశంలో రెషల్యూషన్ నెం: 385 ప్రకారం ఆమోదం తెలపడం జరిగింది. తిరుమల పవిత్రతను కాపాడే ఉద్దేశంతో రోడ్డుకు ఉత్తరం వైపుగా ఉన్న పవిత్రమైన భూమిని భక్తుల సౌకర్యాల కల్పన నిమిత్తం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించుకోవాలని టీటీడీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలిపిరి–చెర్లోపల్లి రోడ్డులో దక్షిణం వైపు ఇప్పటికే పలు నిర్మాణాలు జరిగిన విషయం విదితమే. ఈ కారణంగా దక్షిణం వైపు ఉన్న భూమిని టూరిజం శాఖకు కేటాయించి, తిరుమల కొండకు ఆనుకుని ఉత్తరం వైపుగా ఉన్న పవిత్రమైన భూమిని టీటీడీ తీసుకోవడం జరిగింది. తిరుమల పవిత్రత, భద్రత దృష్ట్యా అలిపిరి రోడ్డులోని తిరుమల కొండకు ఆనుకుని ఉన్న ఉత్తరం వైపు ప్రాంతం టీటీడీకి కీలకమైనది. వాస్తవాలు ఇలా ఉండగా భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంపై ఆరోపణలు చేయడం సబబు కాదు.

## మెగా డీఎస్సీ ఎస్ఏ మ్యాథ్స్‌లో చిత్తూరు జిల్లా టాపర్‌గా మహమ్మద్ జిలాని



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలానికి చెందిన మహమ్మద్ జిలాని మెగా డీఎస్సీ ఎస్ఏ మ్యాథ్స్ ఉర్దూ విభాగంలో చిత్తూరు జిల్లా టాపర్‌గా నిలిచారు. ఎస్ఏ మ్యాథ్స్ ఉర్దూ విభాగంలో 67/100, ఎస్ఏ మ్యాథ్స్ తెలుగు విభాగములో 71.04780/100 మార్కులు వచ్చాయి. రొంపిచెర్ల చిన్న మసీదు వీధికి చెందిన షేక్ మునీర్ బాషా కుమారుడు మహమ్మద్ జిలాని గత 4 సంవత్సరాలుగా తమిళనాడులోని ధర్మపురిలోని సివిఎస్ఈ పాఠశాలలో మ్యాథ్స్ ఐఐటీ ఫౌండేషన్ టీచర్‌గా పనిచేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో నారాయణ, రవీంద్ర భారతి కార్పొరేట్ పాఠశాలల్లో మ్యాథ్స్ ఒలింపియాడ్ టీచర్‌గా 5సంవత్సరాలు పనిచేశారు. ఇదే క్రమంలో డీఎస్సీలో జిల్లా స్థాయి టాపర్‌గా నిలిచారు. కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్షాద్ తెలిపారు. ఆదివారం అనంతపురంలోని దివ్యాంగుల సంఘం రాయలసీమ చైర్మన్ నారాయణస్వామిని కలిశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రస్తుతం దివ్యాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ నిర్వహిస్తోందని వాటిని పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి దివ్యాంగుల పెన్షన్ అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవ్‌లో నిర్వహించి దివ్యాంగుల దగ్గర ఉన్నటువంటి సదరం సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన లబ్ధిదారులందరికీ పెన్షన్ అందేలా చూడాలన్నారు. అలాగే అర్హులైన వారందరికీ ట్రై సైకిళ్లు,



స్కూటర్లు, వాకింగ్ స్టిక్‌లో అందజేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ట్రై సైకిళ్లు, స్కూటర్లు పక్కదారి పడుతున్నాయని నిజమైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు శ్రీను దాది, ప్రసాద్, మహమ్మదలీ పాల్గొన్నారు.